ప్రకాశం జిల్లా తేది:19.07.2025

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్, ఐపీఎస్ గారు.

పరిశుభ్రతే ప్రగతికి సోపానం:జిల్లా ఎస్పీ గారు

ప్లాస్టిక్‌ను నిషేధించి, పర్యావరణాన్ని కాపాడుకుందాం:జిల్లా ఎస్పీ గారు

భవిష్య తరాల భద్రత కోసం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత:జిల్లా ఎస్పీ గారు

ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (SASA) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలిసి స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ర్యాలీ నిర్వహించి, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (SASA) ప్రతిజ్ఞ ను కూడా చేశారు. పోలీస్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేయడంతో పాటు చుట్టుపక్కల చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను గుణపం, పారలతో తీసివేశారు. ఇలా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను పోషించారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి విధి అని, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ద్వారా మనం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాబల్యం ఒకటని, ఒక్కసారి ఉపయోగించి పారేస్తున్న ప్లాస్టిక్ వస్తువులు వందల ఏళ్ల పాటు ప్రకృతిలో కరుగకుండా ఉండి, మానవజాతికి, వన్యప్రాణులకు, మరియు సముద్ర జీవరాశికి ముప్పుగా మారుతున్నాయని, ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది. అలాంటి వాతావరణంలో మనస్సు ప్రశాంతంగా ఉండి, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, ఉత్తమ పనితీరుతో తమ విధులను నిర్వహించగలరని పేర్కొన్నారు.

పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలనీ సూచించారు. ఈరోజు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించి, పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందని అన్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి, ప్రజలకు అవగాహన కల్పించడం వంటివి ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.

అనంతరం SR స్కూల్ విద్యార్థులకు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర గురించి, గుడ్ & బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై జిల్లా ఎస్పీ గారు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు గుడ్ టచ్ & బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై,

ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్య మరియు భవిష్యత్తు గురించి వివరించారు. తల్లిదండ్రులకు బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని నడపాలని విద్యార్థులకు తెలియచేసారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆర్ఐ లు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.







